ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 14.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సును విజయవంతం చేసినందుకు సభ్య దేశాల నాయకులందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు.

2. దేశ వ్యాప్తంగా ఈరోజు హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు.

3. దేశ వ్యాప్తంగా ఈరోజు గణేష్ చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు.

4. దుబాయ్ వేదికగా నిన్న రాత్రి జరిగిన మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్ మ్యాచ్ లో భారత్, శ్రీలంకపై 72 పరుగుల తేడాతో విజయం సాధించి , 8వ సారి టైటిల్ ను కైవసం చేసుకుంది.

**PM - BRICS LEADERS**

ఢిల్లీలో జరిగిన బ్రిక్స్ సదస్సును విజయవంతం చేసినందుకు సభ్య దేశాల నాయకులందరికీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కృతజ్ఞతలు తెలిపారు. రెండు రోజుల సదస్సుకు సంబంధించిన ముఖ్యాంశాలతో కూడిన వీడియోను ప్రధానమంత్రి సామాజిక మాధ్యమ ఖాతాలలో పోస్ట్ చేశారు. బ్రిక్స్ ద్వారా భారత్ అన్ని రంగాలు, ప్రాంతాలలో స్నేహం, భాగస్వామ్యం, సహకారాన్ని ముందుకు తీసుకెళ్లిందని ప్రసంగించిన దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్, అబుదాబి క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్ పాల్గొన్నారు. వీరితో పాటు మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని లే మిన్ హాంగ్,

ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా అల్-సిసి, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ ఆర్. మార్కోస్ జూనియర్, ఉగాండా ఉపాధ్యక్షురాలు జెస్సికా అలుపో, ఇతరులు హాజరయ్యారు. ఈనెల 12-13 తేదీలలో భారత్ ఈ బ్రిక్స్ సదస్సును నిర్వహించింది. ఈ కూటమికి చెందిన 11 సభ్య దేశాలు, 10 భాగస్వామ్య దేశాల నాయకులతో పాటు కొన్ని అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. సదస్సు సందర్భంగా గత మూడు రోజుల్లో వివిధ దేశాల అధినేతలు, ప్రభుత్వ అధిపతులతో ప్రధానమంత్రి మోదీ 15 ప్రత్యక్ష ద్వైపాక్షిక సమావేశాలను నిర్వహించారు.

**NSD**

**MEA BRIEFING-BRICS SUMMIT**

న్యూఢిల్లీలో నిన్న ముగిసిన బ్రిక్స్ స దస్సు అనేక స్పష్టమైన, అభివృద్ధి-ఆధారిత ఫలితాలను అందించిందని విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. న్యూఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో మంత్రిత్వ శాఖ కార్యదర్శి సుధాకర్ దలేలా మాట్లాడుతూ... వివిధ విభాగాల ఆధారంగా 50 కి పైగా స్పష్టమైన ఫలితాలు సాధించా మని, ఇది భారతదేశ బ్రిక్స్ అధ్యక్షతన ఒక గణనీయమైన విజయమని అభివర్ణించారు. ఐక్యరాజ్యసమితి సంస్కరణల అవసరంపై బ్రిక్స్ స్థిరమైన వైఖరిని కొనసాగిస్తోందని , బ్రిక్స్ దేశాలతో తమ భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ భావిస్తోందని చెప్పారు. ఈ సదస్సు బ్రిక్స్ బిజినెస్ కౌన్సిల్ , బ్రిక్స్ మహిళల బిజినెస్ అలైయన్స్ నుండి నివేదికలను కూడా స్వీకరించిందని , ఇవి వ్యాపారాలు, ముఖ్యంగా మహిళా పారిశ్రామికవేత్తల దృక్పథాలను నేరుగా అధినేతల దృష్టికి తీసుకువచ్చాయని దలేలా తెలిపారు.

**SUDHAKAR-DALELA--MEA-BRIC-SUMMIT**

**NSD**

**REV HINDI DIWAS**

దేశ వ్యాప్తంగా ఈరోజు హిందీ భాషా దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. 1949 సెప్టెంబర్ 14వ తేదీన రాజ్యాంగ పరిషత్తు దేవనాగరి లిపిలో వ్రాసిన హిందీ భాషను దేశ అధికార భాషగా ఆమోదించింది. ప్రస్తుతం హిందీ భాష ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే భాషలలో ఒకటిగా ,

52 కోట్లకు పైగా ప్రజలకు మాతృభాషగా ఉంది. హిందీ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని, కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు నవీ ముంబైలో జరిగే హిందీ దివస్ 2026 కార్యక్రమానికి, 6వ అఖిల భారత రాజభాషా సమ్మేళనానికి హాజరు కానున్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో అమిత్ షా 2025-26 సంవత్సరానికి గాను రాజభాష గౌరవ్ , రాజభాష కీర్తి పురస్కారాలను ప్రదానం చేస్తారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పండితులు , సాహితీవేత్తలు, విద్యావేత్తలు, పార్లమెంట్ సభ్యులు, ఉన్నత ప్రభుత్వ అధికారులు , వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొంటారు. హిందీ భాషను అధికార భాషగా , ప్రజల భాషగా , అనుసంధాన భాషగా అభివృద్ధి చేయడంతో పాటు , ఇతర భారతీయ భాషలతో దాని సమన్వయంపై చర్చిస్తారు.

**NSD**

**INDIA OMAN VESSEL**

నిన్న ఒమన్ తీరంలో MT ఎల్ గైయా వాణిజ్య నౌకపై జరిగిన దాడిని భారత్ ఖండించింది. ఇప్పటి వరకు 13 మంది భారత సిబ్బందిని రక్షించామని , గల్లంతైన మరో భారతీయుడి కోసం గాలింపు, సహాయక చర్యలు కొనసాగుతున్నాయని ఒమన్ లోని భారత రాయబార కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని , సహాయక చర్యలలో ఒమన్ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నామని పేర్కొంది. భారత పౌరులను రక్షించడంలో తోడ్పడినందుకు ఒమన్ అధికారులకు భారత్ కృతజ్ఞతలు తెలిపింది. ఆ ప్రాంతంలో శాంతిని పునరుద్ధరించేందుకు ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించి , చర్చలు, దౌత్యం జరపాలని భారత్ మరోసారి పిలుపునిచ్చింది. వాణిజ్య నౌకలు , నావికులు, పౌరులు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం ఆమోదయోగ్యం కాదని భారత్ పేర్కొంది.

**NSD**

**GANESH CHATURTI**

దేశ వ్యాప్తంగా ఈరోజు గణేష్ చతుర్థి పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. జ్ఞానం , శ్రేయస్సు, అదృష్టానికి ప్రతీక అయిన గణేశుడి జన్మదినాన్ని ఈరోజు జరుపుకుంటారు. ఈరోజు నుంచి పది రోజుల పాటు గణేష్ ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాలలో ప్రజలు తమ

ఇళ్లలో మట్టి గణేశుడి విగ్రహాలను ప్రతిష్టించి పూజిస్తారు. సృష్టి , ప్రళయ చక్రానికి ప్రతీకగా గణేశుడి విగ్రహాలను జల వనరులలో నిమజ్జనం చేసే ప్రక్రియతో ఈ వేడుకలు ముగుస్తాయి.

**NSD**

**PREZ GANESH CHATURTI**

వినాయక చవితి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గణేశుడు జ్ఞానం , శ్రేయస్సు, శుభారంభాలకు ప్రతీక అని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. ఈ పండుగ మన జీవితాల్లోకి శక్తిని, జ్ఞానాన్ని సానుకూలతను తీసుకువస్తుందని అన్నారు. ఇది జీవితంలో కొత్త సంకల్పాలతో ప్రగతి పథంలో ముందుకు సాగేందుకు ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తుందని తెలిపారు. గణేశుడు ప్రతి ఒక్కరి జీవితంలోకి ఆనందం , శాంతి, మంచి ఆరోగ్యం, శ్రేయస్సును ప్రసాదించాలని రాష్ట్రపతి ముర్ము ప్రార్థించారు.

**NSD**

**AMIT SHAH SEVA SANKALP ABHIYAN**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రజాసేవ ప్రస్థానం 25 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా, ఈనెల 17 నుంచి వచ్చే నెల 17 వరకు నెల రోజుల పాటు దేశ వ్యాప్తంగా 'సేవా సంకల్ప్ అభియాన్'ను నిర్వహిస్తున్నట్లు కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రకటించారు. ప్రజా భాగస్వామ్యంతో 2047 నాటికి 'వికీర్ణ భారత్' నిర్మాణ సంకల్పాన్ని బలోపేతం చేసేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ముంబైలో నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో అమిత్ షా మాట్లాడుతూ... ఈ ప్రచారాన్ని దేశ వ్యాప్తంగా బీజేపీ , ఎన్డీఏ భాగస్వాములు, స్వచ్ఛంద సంస్థలు, పౌరులు కలిసి నిర్వహిస్తారని తెలిపారు. ఈ ప్రచారాన్ని ప్రతి రాష్ట్రం , కేంద్రపాలిత ప్రాంతం , జిల్లా, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గం , బూత్ స్థాయికి తీసుకువెళ్తామని అమిత్ షా పేర్కొన్నారు.

బైట్ ... అమిత్ షా, హోం మంత్రి

**NSD**

**CRICKET WOMEN'S ASIA CUP**

దుబాయ్ వేదికగా నిన్న రాత్రి జరిగిన మహిళల ఆసియా కప్ 2026 ఫైనల్ మ్యాచ్ లో భారత్, శ్రీలంకపై 72 పరుగుల తేడాతో విజయం సాధించి , 8వ సారి ఆసియా కప్ టైటిల్ ను కైవసం

చేసుకుంది. వన్డే, టీ20 ఫార్మాట్లలో కలిపి ఆసియా కప్ ఫైనల్ లో శ్రీలంకపై భారత్‌కు ఇది 6వ విజయం. ఓపెనర్లు షఫాలీ వర్మ, స్మృతి మంధాన 129 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పడంతో భారత్ తొలుత 5 వికెట్ల నష్టానికి 183 పరుగుల స్కోరును నమోదు చేసింది. అనంతరం భారత బౌలర్లు 19.4 ఓవర్లలో శ్రీలంకను 111 పరుగులకే ఆలౌట్ చేశారు.

**NSD**

**CRICKET IND VS AFG**

మూడు మ్యాచ్ ల పురుషుల టీ20 అంతర్జాతీయ క్రికెట్ లో భాగంగా భారత్, ఆఫ్ఘనిస్తాన్ జట్ల మధ్య నిన్న రాత్రి జరిగిన మొదటి మ్యాచ్ లో ఆఫ్ఘానిస్థాన్ పై భారత్ 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0 ఆధిక్యం సాధించింది. ముందుగా టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకుంది. ఆఫ్ఘనిస్తాన్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 156 పరుగులు చేసింది. భారత్ తరఫున అర్‌ష్ దీప్ సింగ్ 19 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. భారత్ 13.4 ఓవర్లలోనే 3 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసి విజయం సాధించింది.

**NSD**

**PM HOCKEY**

ఆసియా కప్ టైటిల్ ను కైవసం చేసుకున్న భారత జూనియర్ మహిళల హాకీ జట్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభినందిం చారు. ఈ విజయం క్రీడాకారుల ప్రతిభ , పట్టుదలను ప్రతిబింబిస్తుందని మోదీ సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు , ఫైనల్‌లో దక్షిణ కొరియాపై 4-1 తేడాతో ఘన విజయం సాధించి ఆసియా కప్ ను గెలుచుకున్న జూనియర్ పురుషుల హాకీ జట్టును కూడా ప్రధానమంత్రి అభినందించారు.

**NSD**

**EVE IMD WEATHER**

గుజరాత్ లో ఈరోజు అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీ , హర్యానా, చండీగఢ్, పంజాబ్, తూర్పు రాజస్థాన్, అస్సాం, అరుణాచల్ ప్రదేశ్‌లలో కూడా ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ ప్రాంతాలలో ఈరోజు, రేపు ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అస్సాం ,

మేఘాలయ, ఛత్తీస్‌గఢ్, గుజరాత్, ఉత్తరాఖండ్ లలో కూడా ఇలాంటి వాతావరణ పరిస్థితులే కొనసాగే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

NSD

**SHUKLA :: JAIRAJ MP-I 14.09.2026**

**PM - BRICS LEADERS**

Prime Minister Narendra Modi has expressed gratitude to the leaders of all the BRICS member countries for making the Delhi summit of the grouping productive and outcome-oriented. A video reflecting key moments of the two-day summit was posted on the social media handles of the prime minister. In the video, a part of the prime minister's summit speech was shown where he said through BRICS, India has advanced friendship, partnership and cooperation all across. The leaders who attended the summit included Russian President Vladimir Putin, Chinese President Xi Jinping, Iranian President Masoud Pezeshkian and Abu Dhabi's Crown Prince Mohamed bin Zayed Al Nahyan. Malaysian Prime Minister Anwar Ibrahim, Vietnamese Prime Minister Le Minh Hung, Indonesian President Prabowo Subianto, Egypt's President Abdel Fattah El-Sisi, President of the Philippines Ferdinand R Marcos Jr, Uganda's Vice President Jessica Alupo, besides others, also attended the summit. India hosted the BRICS Summit on September 12-13 and it was attended by the leaders of the 11 member countries and 10 partner countries of the grouping, besides some international organisations. Mr Modi also held 15 sit-down bilateral meetings with heads of states or heads of governments in the last three days on the sidelines of the summit.

**PM VIDEO/PTI/0623**

**SWATI::MEENU EP-I 13.09.2026**

**MEA BRIEFING-BRICS SUMMIT**

The External Affairs Ministry today said, the BRICS Summit, which concluded in New Delhi today, produced a number of concrete and development-oriented outcomes. Briefing the media in New Delhi this afternoon, Secretary (Economic Relations) in the Ministry, Sudhakar Dalela, said more than 50 concrete outcomes had been achieved across various thematic tracks, describing this as a significant achievement of India’s BRICS Chairship. He said BRICS has maintained a consistent position on the need for reform of the United Nations, and added that India would like

to further strengthen its engagement with BRICS countries.

Mr. Dalela said the Summit also received reports from the BRICS Business Council and the BRICS Women's Business Alliance, bringing the perspectives of businesses, particularly women entrepreneurs, directly to the leaders. He said Prime Minister Narendra Modi delivered the closing remarks at the conclusion of the open session and extended his best wishes to Chinese President Xi Jinping as China takes over the BRICS Chairship for 2027. The Prime Minister also thanked all delegations and their teams for contributing to the success of the Summit.

Mr. Dalela said India's BRICS Chairship also provided an opportunity to showcase the country's rich cultural heritage and promote cultural exchanges among BRICS countries. He added that it created a valuable platform for civil society, including academia and think tanks, to contribute ideas and suggestions on the future direction of BRICS.

The Secretary said India's priorities during its Chairship received strong support from BRICS member and partner countries. He highlighted that India also used the Chairship to take BRICS closer to its people, particularly the youth, with a strong focus on women's participation through the dedicated Women's Working Group and other cross-cutting initiatives.

<><><>**BRICS TEAM/1857 HRS**

**SHUKLA MP-I 14.09.2026**

**PREZ- GANESH CHATURTHI**

President Droupadi Murmu has extended greetings on the occasion of Ganesh Chaturthi. In her message, President said that Lord Ganesha symbolises wisdom, prosperity and auspicious beginnings. The festival of Ganesh Chaturthi brings energy, knowledge and positivity into our lives. She said that the sacred festival inspires everyone to move forward on the path of progress with new resolutions in life. President Murmu prayed that Lord Ganesha brings happiness, peace, good health and prosperity into everyone's lives.

**CB/AMAN/0432**

**SHUKLA MP-I 14.09.2026**

**REV. HINDI DIWAS**

Hindi Diwas is being celebrated across the country today. It was on this day in 1949 that the Constituent Assembly adopted Hindi written in Devanagari script as the official language of the country. Today, Hindi is one of the widely spoken languages in the world and the first language of more than 52 crore people. Union Home Minister Amit Shah will attend the Hindi Diwas 2026 program and the 6th All India Rajbhasha Sammelan (Official Language Conference) in Navi Mumbai today. The two-day conference will bring together scholars, litterateurs, educationists, Members of Parliament, senior government officials and distinguished personalities from various fields to deliberate on the development of Hindi as the Official Language, people's language and link language, besides its coordination with other Indian languages. During the inaugural session, Amit Shah will present the Rajbhasha Gaurav and Rajbhasha Kirti Awards for 2025-26. The awards will honour institutions and individuals who have made outstanding contributions to the field of Official Language.
**NET/DD NEWS/0512**

**SWATI::MEENU EP-I 13.09.2026**

**SHAH-SEVA ABHIYAN**

Union Home Minister Amit Shah today announced that Bharatiya Janata Party workers, NDA partners and several voluntary organisations will undertake the "Seva Sankalp Abhiyan" across the country between 17th of this month and 17th of October. Addressing media persons in Mumbai, Mr. Shah said, the campaign aims to contribute to the vision of a Viksit Bharat through Jan Bhagidari. Mr. Shah said, 17th of September marks Prime Minister Narendra Modi's birthday, while October this year marks the completion of 25 years of his public service as Chief Minister and Prime Minister. He also highlighted various infrastructure, social and cultural initiatives undertaken under the NDA government led by Prime Minister Modi.
<><><>C PRARTHANA, SHAILAJA TIWALE, MUMBAI, MAIL,1722 HRS.

**SHUKLA MP-I 14.09.2026**
**INDIA-OMAN VESSEL**

India has condemned the attack on the commercial vessel MT E**L** Gaia off the coast of Oman yesterday. In a statement, the Indian Embassy

in Oman said, 13 Indian crew members have been rescued so far, while search and rescue operations are continuing for one missing Indian national. The Embassy said it is closely monitoring the situation and coordinating with Omani authorities in the ongoing search and rescue operation. It also thanked the Omani authorities for their support in rescuing the Indian nationals. India reiterated its call for the immediate de-escalation of tensions and for dialogue and diplomacy to restore peace in the region. It said that targeting commercial shipping, seafarers, civilians and civilian infrastructure is unacceptable. The Embassy also called for the earliest restoration of free and safe navigation and the flow of commerce through international waterways in the region.

**CB/NITIKA/SUPARNA/0440**

**SHUKLA MP-II 14.09.2026**

**CRICKET-IND VS AFG**

In Men's Cricket, India defeated Afghanistan by 7 wickets in the first T20 International at the Arun Jaitley Stadium in Delhi last night, taking a 1-0 lead in the three-match series. After India won the toss and chose to bowl first, Afghanistan struggled early and collapsed to 43 for 5. A strong 83-run partnership between Azmatullah Omarzai and Mohammad Nabi pushed Afghanistan's final score to 156 for 8 in 20 overs. For India, Arshdeep Singh picked up 3 wickets for 19 runs. India chased down the target comfortably, reaching 157 for 3 in just 13.4 overs with 38 balls left. Opener Abhishek Sharma was named Player of the Match for a blistering 82 runs off 32 balls, sharing a massive 121-run stand with Ishan Kishan.

The remaining two matches of the series will be played at the same venue on Tuesday and Thursday.

**NET/0425**

**SHUKLA MP-II 14.09.2026**

**CRICKET-IND VS AFG**

In Men's Cricket, India defeated Afghanistan by 7 wickets in the first T20 International at the Arun Jaitley Stadium in Delhi last night, taking a 1-0 lead in the three-match series. After India won the toss and chose to bowl first, Afghanistan struggled early and collapsed to 43 for 5. A strong 83-run partnership between Azmatullah Omarzai and Mohammad Nabi pushed Afghanistan's final score to 156 for 8 in 20 overs. For India,

Arshdeep Singh picked up 3 wickets for 19 runs. India chased down the target comfortably, reaching 157 for 3 in just 13.4 overs with 38 balls left. Opener Abhishek Sharma was named Player of the Match for a blistering 82 runs off 32 balls, sharing a massive 121-run stand with Ishan Kishan. The remaining two matches of the series will be played at the same venue on Tuesday and Thursday.

**NET/0425**

**SWATI EP-I 13-09-2026**

**EVE-IMD WEATHER**

The India Meteorological Department (IMD) has issued an orange colour warning for very heavy rainfall over Gujarat tomorrow. Heavy rainfall is also expected over Delhi, Haryana, Chandigarh, Punjab, East Rajasthan, Assam and Arunachal Pradesh tomorrow. According to the Weather Agency, thunderstorms accompanied with lightning and gusty winds conditions are expected over Andhra Pradesh, South Interior Karnataka and Tamil Nadu Puducherry and Karaikal during the next two to three days. Similar weather conditions are expected to prevail over Assam, Meghalaya, Chhattisgarh, Gujarat and Uttarakhand for tomorrow. <><><>

**NITIKA/PRIYA/1933 HRS**